
విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell:9247819181,
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | మంగళ వారం 11 జూన్ 2024 | పేజీలు : 4 వెల : రూ.2

## వెట్టిచాకిరీకి అంతం చేద్దాం..!


- రేపటి పౌరులకు స్వేచ్ఛ, హక్కులను కల్పిద్దాం
- కరోనా కల్లోలాల ఫలితంగా విపరీతంగా పెరిగిన బాల కార్మికుల సంఖ్య
- ముఖ్య దుష్ఫలితాల్లో బాలికల లైంగిక వేదింపులు
- శరీరక మానసిక ఎదుగుదల మందగించడం




**డెస్క్ మన వార్త** : వాతావరణ ప్రతికూల విపత్తులు, కరోనా కల్లోలాల ఫలితంగా బాల కార్మికుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా 217 మిలియన్ల బాల కార్మికులు (ప్రతి 10 మందిలో ఒకరు) ఉన్నారని గమనించాలి. బాల కార్మిక వ్యవస్థ ముఖ్య దుష్ఫలితాల్లో బాలికల లైంగిక వేదింపులు, చర్మ/ఊపిరితిత్తుల/దృష్టి సంబంధ వ్యాధులు, విద్యకు దూరం కావడం, శరీరక మానసిక ఎదుగుదల మందగించడం, అసంఘటిత కార్మికుడిగా బతుకు భారం కావడం లాంటివి వస్తాయి. 5 - 14 లోపు వయస్సు కలిగిన బాలల్ని పనిలో వినియోగించడం చట్టపరంగా నేరంగా చూడబడుతుంది. కౌమారదశలో 14 - 18 ఏండ్ల లోపు యువతను పరిమిత గంటలు సురక్షిత పనులకు మాత్రమే వినియోగించవచ్చని, ప్రమాదకర వాతావరణం మరియు రసాయనాలు లాంటి పరిశ్రమల్లో పనికి వినియోగించవద్దని చట్టం చేరబడింది. విపత్తుల విజృంభనతో పేదలందరూ నిరుపేదలుగా, ఉద్యోగులు నిరుద్యోగులుగా మారడం చూస్తుండగానే జరిగి పోయింది. ఆర్థిక అభద్రత, కుటుంబ ఆదాయం తగ్గడం, సాంఘీక భద్రత కొరవడడం, పాఠశాలలు లేకపోవడం లాంటి కారణాలతో పేద కుటుంబాల పిల్లలు కార్మికులుగా అవతారమెత్తడం మినహా మరో మార్గం లేకుండా పోయింది. లాక్‌డౌన్‌లు పేదల పాలిట అశనిపాతంగా మారిన విషయం మరిచి పోలేదు. పని లేకపోవడంతో ఆకలి చావులకు ఆస్కారం ఏర్పడింది. విద్యాలయాల మూసివేతతో కనీసం మద్యాహ్న భోజన వసతులకు కూడా దూరం కావడం జరిగి పోయింది. బాలల హక్కులను, స్వేచ్ఛను దూరిలచేరాన్ని రూపుమాపడానికి 2002 నుంచి ఐరాస, యూనిసెఫ్, అంతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్తంగా ప్రతి ఏట 12 జూన్ రోజున 'ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం' పాటించుట ఆనవాయితీగా మారింది. ఐరాస తీర్మాణం ప్రకారం 2021 ఏడాదిని 'అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సంవత్సరం'గా కూడా జరుపుకోవడం చూసాం. ఐరాస రూపొందించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2025 నాటికి బాల కార్మిక వ్యవస్థను అంతం చేయాలని సంకల్పించి తగు కార్యాచరణను అమలు పరుస్తున్నారు. ఆఫ్రికా, ఆసియా, పసిఫిక్ ప్రాంతాల్లోనే 90 శాతం బాల కార్మికులు ఉన్నారని అర్థం అవుతున్నది. ఆఫ్రికాలో 72 మిలియన్లు (20 శాతం), ఆసియా-పసిఫిక్‌లో 62 మిలియన్లు (7 శాతం), అమెరికాలో 11 మిలియన్లు (5 శాతం), యూరప్-సెంట్రల్ ఆసియాలో 1 మిలియన్ (4 శాతం) మరియు అరబ్ ప్రాంతంలో 3 శాతం బాల కార్మికులు ఉన్నారని అంచన. సహజంగానే పేద ఆర్థికంగా వెనకబడిన దేశాల్లో చిన్నారి చేతులకు కార్మిక సంకెళ్ళు పడుతున్నాయి. పేద, మధ్య ఆదాయ దేశాల్లో 9 శాతం, ఉన్నత మధ్య తరగతి-ధనిక దేశాల్లో 7 శాతం బాల కార్మికులు ఉన్నారు. 5-17 ఏండ్ల లోపు వయస్సు ఉన్న 73 మిలియన్ల బాలలు ప్రమాదకర విషవలయంలో మగ్గుతున్నారు. బాల కార్మికుల్లో 5-11 ఏండ్ల వారు 48 శాతం, 12-14 ఏండ్ల వారు 28 శాతం, 15-17 లోపు వారు 24 శాతం ఉన్నారు. బాల కార్మికులు ముఖ్యంగా 71 శాతం వ్యవసాయం, వ్యవసాయానుబంధ రంగాల్లోనే పని చేస్తున్నారని, 17 శాతం సేవారంగంలో, 12 శాతం పారిశ్రామికరంగంలో గడుపుతున్నారని తేలింది. ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం-2024 నినాదంగా "బాల కార్మిక వ్యవస్థను అంతం చేయడానికి అంకితభావంతో పని చేద్దాం" అనే అంశాన్ని తీసుకున్నారు.

## తొలకరి పలకరింపు - రైతు పులకింపు

- అవగాహన సేద్యంతోనే అధిక పంట దిగుబడి
- తేలికగా నకిలీ విత్తనాలు గుర్తించండి
- శుభ్రత, నాణ్యత, మొలకెత్తే స్వభావ విత్తనాలే మేలు
- తక్కువ ఖర్చులో విత్తనోత్పత్తి, శుద్ధి చేయండి
- ప్రభుత్వ సీడ్స్ కొనుగోలు మేలే
- స్ఫూర్తి రత్న డాక్టర్ మోడాల మార్క్ విశ్లేషణ



**మన వార్త** తొలకరి జల్లు పలకరించింది. రైతు మది పులకించి, సాగుకు సిద్ధమవయ్యారు. ఈ స్థితిలో నకిలీ విత్తనాలను సులభంగా గుర్తించండి. శుభ్రత, నాణ్యత, మొలకెత్తే స్వభావ విత్తనాలనే ఎంచుకోండి. స్వయంగా తక్కువ ఖర్చులో విత్తనోత్పత్తి, శుద్ధి చేయండి. ప్రభుత్వ సీడ్స్ కొనుగోలు మేలే. అధికారుల సూచనల ఆచరణతో అధిక పంట దిగుబడి సాధించండి.ఏటా పలు ప్రైవేట్ విత్తన కంపెనీలు ఆకర్షణీయ ప్యాకింగ్, నకిలీ లేబుళ్లతో రైతులను మోసం చేస్తున్నాయి. వీటి విక్రయాలను ప్రభుత్వ యంత్రాంగం అడ్డుకోలేక పోతుంది. ఈసారైనా రైతులు వ్యవసాయాధికారుల సూచనలను ఆచరించండి. శుభ్రత, నాణ్యత, మొలకెత్తే స్వభావ విత్తనాలే మేలైనవని గుర్తించండి. తక్కువ ఖర్చులోనే మేలు రకం విత్తనాలను స్వయంగా ఉత్పత్తి చేసుకోండి. ఎక్కువ పంట దిగుబడి పొందండి. పరిశోధనా సంస్థల్లో వ్యవసాయ శాస్త్రవేత్తల పర్యవేక్షణలో రూపొందించే, బ్రీడర్ విత్తనం నుంచి ఫౌండేషన్ విత్తనాన్ని ఉత్పత్తి చేస్తారు. ఈ ఫౌండేషన్ విత్తనాల నుంచి సర్టిఫైడ్ విత్తనాలు ఉత్పత్తి అవుతాయి. వీటినే వాడండి. సర్టిఫైడ్ సీడ్స్ జన్యుపరంగా మంచి లక్షణాలు ఉంటాయి. మొలక శాతం ఎక్కువ ఉంటుంది. రోగ కారక శిలీంద్రాల బెడద ఉండదు. ఈ విత్తనాలతో, పండించిన పంటల నుంచి, విత్తనోత్పత్తితో, పంటలు సాగు చేసి, అధిక దిగుబడులు సాధించండి. మేలురకం వరి, అపరాలు, పచ్చిరొట్ట విత్తనాలు అందించేందుకు, టీజీ సీడ్స్ సంస్థ ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. ఆయా పంపిణీ కేంద్రాల్లో విత్తనాలను రైతులకు విక్రయించనుంది. 60 శాతం సబ్సిడీ ఇస్తున్న జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలను కొనండి. తక్కువ ధర పురుగు మందులు, రసాయన ఎరువులను, ఎక్కువ ధర ఉండే కంపెనీల పేరుతో వ్యాపారులు విక్రయిస్తుంటారు. చలామణిలో ఉన్న ఎరువులు, పురుగు మందులను పోలి ఉండే నకిలీలను విక్రయిస్తున్నారు. తేమ కలిగి, గడ్డ కట్టిన వాటిలో నాణ్యత ప్రమాణాలు లోపిస్తాయి. గుళికలన్నీ ఒకే రంగులో ఉంటాయి. వేరే పదార్థం ఎరువులో కనిపిస్తే, దాన్ని కల్తీగా గుర్తించండి.



## తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురికి మంత్రి వర్గంలో చోటు



**మన వార్త** : కేంద్రంలో బీజేపీ సారధ్యంలోని ఎన్డీఏ కూటమి మూడోసారి ముచ్చటగా కొలువు దీరింది. ప్రధానిగా నరేంద్రమోదీ మంత్రి వర్గంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురికి చోటు దక్కింది. సికింద్రాబాద్ నుంచి గెలుపొందిన జీ కిషన్ రెడ్డి, కరీంనగర్ నుంచి ఎన్నికైన బండి సంజయ్, ఆంధ్రప్రదేశ్ నుంచి కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మలకు చోటు దక్కింది. నరేంద్రమోదీ 2.0 క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్న జీ కిషన్ రెడ్డి మినహా అందరూ తొలిసారి కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు. 2019 ఎన్నికల్లో తొలిసారి కరీంనగర్ స్థానం నుంచి గెలుపొందిన బండి సంజయ్ కుమార్‌కు సహాయ మంత్రి పదవి లభించింది. తెలంగాణ నుంచి ఇద్దరు బీజేపీ నేతలకే ప్రధాని మోదీ అవకాశం కల్పించారు. 2019 ఎన్నికల్లో గెలుపొందగానే తెలంగాణ బీజేపీ శాఖ అధ్యక్షుడిగా బండి సంజయ్ నియమితులయ్యారు. కానీ, 2023 అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు ఆయనను తప్పించి, కిషన్ రెడ్డికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీకాకుళం లోక్ సభా స్థానం నుంచి మూడోసారి గెలుపొందిన టీడీపీ నేత కింజారపు రామ్మోహన్ నాయుడు కేంద్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణం చేశారు. టీడీపీ వ్యవస్థాపక నేతల్లో ఒకరైన అచ్చెన్నాయుడు కుమారుడే రామ్మోహన్ నాయుడు. గుంటూరు లోక్ సభ స్థానం నుంచి టీడీపీ తరఫున ఎన్నికైన పెమ్మసాని చంద్రశేఖర్‌కూ సహాయ మంత్రి పదవి లభించింది. పెమ్మరాజు చంద్రశేఖర్ తొలిసారి పార్లమెంట్ కు ఎన్నికయ్యారు. ఇక బీజేపీ అభ్యర్థిగా నర్సాపురం నుంచి గెలుపొందిన భూపతిరాజు శ్రీనివాస వర్మకూ సహాయ మంత్రి హోదా లభించింది. భూపతి రాజు శ్రీనివాసవర్మ కూడా పార్లమెంటుకు ఎన్నికవ్వడం ఇదే తొలిసారి.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## రాత్రిపూట వ్యాపారాలకు అనుమతులు ఉన్నాయా..?



హైదరాబాద్ : నగరంలో గత కొన్నేళ్లుగా రాత్రిపూట రోడ్ల పక్కన టిఫిన్లు అమ్మడం ఎక్కువగా కనిపిస్తోంది. దానికి తోడు యువత కూడా ఓ సమయం అంటూ లేకుండా ఏ అర్ధరాత్రి అయినా సరే బయటికి వచ్చి టిఫిన్ చేసి వెళ్లడానికి తెగ ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో అది వ్యాపారస్తులకు కూడా మంచి రాబడి తెచ్చిపెడుతుండడంతో మరింత విస్తృతంగా సాగుతోంది.ఇప్పుడు ఇలాంటి వ్యాపారాలు నిర్వహించడమే పెద్ద తలనొప్పిగా మారింది. పాతబస్తీలో రాత్రిపూట బిర్యానీ అని, మండీ అని, ఇడ్లీ దోశ వ్యాపారాలు అని నిర్వహిస్తుండడం అత్యంత ప్రమాదంగా మారింది. చార్మినార్ పరిసర ప్రాంతాల్లో పోలీస్ కనుసన్నుల్లోనే నడుస్తున్న కొన్ని వ్యాపారాలు అటు ప్రజలకు, ఇటు మహిళలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి ఇడ్లీ, దోశ, బిర్యాని తినడానికి రాత్రిపూట యువత క్యూ కడుతున్నారు. రాత్రి 11 గంటల తర్వాత వ్యాపార సముదాయాలు పూర్తిగా బంద్ చేయాలని హైదరాబాద్ నగర కమిషనర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ కూడా ఎలాంటి ఫలితం లేదు. వ్యాపారస్తులు స్థానిక పోలీసులతో కుమ్మక్కై వ్యాపారాలు యధావిధిగా కొనసాగిస్తున్నారు. అంత రాత్రిపూట తినడానికి వచ్చే వాళ్లతో పాటు మందుబాబుల ఆగడాలు ఎక్కువయ్యాయి. మరీ ముఖ్యంగా గంజాయి బ్యాచ్ ఇదే అదనుగా రాత్రివేళల్లో రెచ్చిపోతున్నారు. గంజాయి బ్యాచ్ మత్తులో తూలుతూ ఏకంగా పోలీసులతో పాటు వారి వాహనాలపై దాడులు చేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి.అమాయక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకోని పరిస్థితులు ఉన్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# రాజన్న ఆలయంలో పోటెత్తిన భక్తులు..



**వేములవాడ, జూన్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
దక్షిణ కాశీగా ప్రసిద్ధి కాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. దీంతో ఆలయంలో భక్తులు రద్దీగా మారింది. ధర్మ దర్శనం భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు పర్యవేస్తున్నారు. ముందుగా ధర్మగుండంలో పుణ్య స్థానం ఆచరించి కోడ మొక్కులతో పాటు తలనీలాలు సమర్పించుకొని ఇతర మొక్కులు చెల్లించుకుని సేవలో తరించారు. స్వామివారి ఇష్టమైన సోమవారం సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చందుర్తిలో మూలనపడ్డ చెత్త బండ్లు



**చందుర్తి మండల్, జూన్ 10 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**
గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు చెత్త సేకరణ రిక్షా బండ్లను అందజేశారు. కానీ చందుర్తి గ్రామపంచాయతీలో వాటిని నిరుపయోగంగా వదిలేశారు. గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతోనే చెత్త బండ్లు మూలన పడ్డాయని గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి చెత్త బండ్లును ఉపయోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఉత్సాహంగా కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్..



**వేములవాడ, జూన్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలో సాయి టీం ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ టీయుడబ్ల్యూజే హెచ్ 143 సౌజన్యంతో ప్రారంభించిన క్రికెట్ టోర్నమెంట్ కొనసాగుతుంది నేటికీ నాలుగో రోజుకు చేరుకుంది క్రీడాకారుల మధ్య పోటా పోటీగా టోర్నీ జరుగుతుండగా అధిక సంఖ్యలో ప్రేక్షకులు విచ్చేసి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు కాగా ఇది సాయి టీం ఆధ్వర్యంలో ఆరవసారి టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.

# నీట్ పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 10 (మన వార్త ప్రతీదీ పాలుగున)**
సుజాతనగర్ దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలు అనేక అవకతవకులు జరిగాయి. ఈ తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని,మే 5న పరీక్ష నిర్వహించడం జరిగింది దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారు .ప్రకటించిన ఫలితాలలో అనేక అవకతగులు జరిగాయని, విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారి అనుమానాలు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలు బలాన్నిస్తుంది. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలి. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసి నీట్ పరీక్షలు రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వం చెప్పిన కూడా వారి మాటను పెడచెవిన పెట్టి నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాదిమంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరం అవుతున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై పేపర్ లీకేజీల పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని. గుగులోత్ వంశీ డిమాండ్ చేశారు

# సైదాపూర్ మండలంలో కవ్వంపల్లి జన్మదిన వేడుకలు....




**సైదాపూర్ జూన్ 10 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
సైదాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ ఆధ్వర్యంలో మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవ్వంపల్లి నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడానికి వచ్చారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గా పార్టీ నీ మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నారని తెలిపారు . పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండారపు శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ బోనగిరి అనిల్,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# అంబరానంటిన బిజెపి శ్రేణుల సంబరాలు



**శంకరపట్నం,జూన్10(మన వార్త ప్రతినిధి నేరెల్ల సంతోష్)**
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కు కేంద్ర మంత్రి పదవి రావడం పట్ల శంకరపట్నం మండల కేంద్రంలో బిజెపి శ్రేణుల సంబరాలు అంబరానంటాయి.బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఏనుగుల అనీల్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో బీజేపీ శ్రేణులు నృత్యాలలో హోరెత్తించారు.నరేంద్ర మోడీకి, జై బండి సంజయ్ కి అంటూ నినాదాలు చేశారు.అంబేద్కర్ విగ్రహం నుండి ఐలమ్మ విగ్రహం వరకు ర్యాలీ తీసి, బాణాసంచా పేల్చి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య,మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్,నాయకులు దొంగల రాములు,కొయ్యడ కుమార్ యాదవ్,పల్లే శివారెడ్డి, రాసమల్ల శ్రీనివాస్,పెసరి అర్జున్,బిజిలి సారయ్య,కనకం సాగర్,మంద సత్యనారాయణ,నందగోని శ్రీనివాస్,శ్రీకాంత్,సాయి,రాజు, సాగర్,మధు,రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సైదాపూర్ మండలం లో బడిబాట విశ్వృత ప్రచారం...



**సైదాపూర్ ,జూన్ 10(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా ఉపాద్యాయులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. సైదాపూర్ మండల కేంద్రంలోని వెన్కేపల్లి ఉన్నత పాఠశాల ఉపాద్యాయులు సైదాపూర్,వెన్కేపల్లి, జాగిరిపల్లి, గర్రెపల్లి, ఘనపూర్,బొత్తలపల్లి, రామచంద్రాపూర్ ,కురుమపల్లి గ్రామాలలో ఇంటింటా తిరుగుతూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యతో పాటు, డిజిటల్ విద్యాబోధన, అత్యాధునిక సౌకర్యాలు, ఉచిత పుస్తకాలు, సన్నబియ్యంతో నాణ్యమైన ఉచిత మధ్యాహ్న బిజనంతో పాటు యునిఫాం ఇస్తున్నట్లు చెబుతున్నారు. ఈ విద్యాసంవత్సరం వెన్కేపల్లి పాఠశాలలో10వ తరగతిలో 100/-శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు.మానసిక ఉల్లాసం పంచే ఆహ్లాదకర విశాల మైదానంలో క్రీడా నైపుణ్య శిక్షణ, సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు, జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దిన వె న్కే పల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెరుగు దేవేందర్ రెడ్డి కోరారు. ఈ బడిబాట కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా కవ్వంపెల్లి జన్మదిన వేడుకలు





**శంకరపట్నం,జూన్10(మన వార్త ప్రతినిధి నేరెల్ల సంతోష్)**
కరీంనగర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు,మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ 58వ జన్మదిన వేడుకలను సోమవారం శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా టపాసులు పేల్చి,కేక్ కోసి స్వీట్లు పంపిణీ చేశారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం తిమ్మాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, జిల్లా నాయకుల బండారి తిరుపతి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్సామొద్దీన్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దుర్గం తిరుపతి,బీసీ సెల్ ప్రెసిడెంట్ నాంపల్లి, తిరుపతి,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కవ్వ పద్మ, మహిళా మండల అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, మహమ్మద్ షారుక్,అయాన్, జిల్లా,మండల అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదిహేనెళ్ల తర్వాత ఒక్క చోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు



**వేములవాడ జూన్ 10( మన వార్త ప్రతినిధి )**
రాజన్న సిరిసిల్ల పట్టణం జిల్లా ప్రజా పరిషత్ సెకండరి బాలబాలికల పాఠశాల 2007-2008 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం మండల కేంద్రంలో వెంకంపేట సమీపంలో సాయికృష్ణ పంక్షన్ హాల్ నందు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. పదో తరగతి పూర్తి అయినా 15 ఏళ్ల అనంతరం 60 మంది పూర్వ విద్యార్థులు 10 మంది ఉపాధ్యాయులు తిరిగి ఒకే వేదికపై కలిశారు. ఆత్మీయ పలకరింపులు, యోగక్షేమాలతో సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో విద్యార్థులు జరుపుకోవాలని నిర్ణయం తీసుకున్నారు . వివిధ రంగాల్లో ఎక్కడెక్కడో స్థిరపడి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన అందరూ ఒక్క చోటకు చేరడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.ఈ సందర్భంగా అప్పటి ఏబీవీపీ నాయకులు పడిగే శ్రీనివాస్ మరియు బండారి చందు మాట్లాడుతూ బాల్యంలో తల్లిదండ్రులు గురువులైతే విద్యాబోదనతో పాటు సమాజంలో మెలకువలను నేర్పేది ఉపాధ్యాయులని చెప్పుకొచ్చారు .ఉపాధ్యాయుల మెప్పు పొందారు,ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్నికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు . అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ పట్టుదలతో చదివి ప్రతి ఒక్కరు నేడు మంచి జీవితాన్ని అనుభవిస్తున్నారని చెప్పారు. ముందు ముందు కూడా ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు . ఈ సందర్భంగా నాటి సంగతులను నెమరు వేసుకున్నారు. ఆ విద్యా సంవత్సరం తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. అప్పటి మధుర స్మృతులు, తీపి సంఘటనలు గుర్తుకు వస్తున్నాయని, వాటిని నెమరు వేసుకొని ఆనందిస్తున్నామని ఆ కలయిక తమకు గర్వకారణంగా ఉందని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందని, ఈనాటి కలయిక మరపురానిదని వారు పేర్కొన్నారు. విద్యా బోధన చేసిన గురువులకు భక్తితో ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి నారాయణ,రాజ్య లక్ష్మి , దశరథం రఘుపతి,సత్తయ్య,కృష్ణ కుమారి,హెడ్ మాస్టర్ . మాధవ రావు పాల్గొన్నారు

# ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి..**



**వేములవాడ, జూన్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు సోమవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పి.గౌతమి, ఖీమ్యా నాయక్ లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల విజయవంతంగా నిర్వహించ దంలో అధికారులు సఫలీకృతులయ్యారని కలెక్టర్ అభినందించారు. పరిపాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత అందించాలని, పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు.మన జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించి 54 దరఖాస్తులు, ఉపాధి కల్పనకు సంబంధించి 11 దరఖాస్తులు మొదలగు వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 121 ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని వీటిని వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని కలెక్టర్ సూచించారు.వర్షాకాలం రానున్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలలో పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సీజనల్ వ్యాధులను నియంత్రణకు ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలలో సైతం ఎక్కడ నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. గౌతమి, కిమ్యా నాయక్, అర్.డి.ఓ.లు రమేష్, రాజేశ్వర్, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం



**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్..**

**వేములవాడ, జూన్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 15 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## అనుమతి లేని పాఠశాలలు మీద చర్యలు తీసుకోవాలి..



**వేములవాడ, జూన్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):** అనుమతి లేని పాఠశాలలు మీద చర్యలు తీసుకోవాలి.కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న కొన్ని అనుమతి లేని గుర్తింపు లేని పాఠశాలల మీద చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.విద్య సంవత్సరం ప్రారంభం అవుతున్నందున అనుమతి లేని గుర్తింపు లేని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల మీద చర్యలు తీసుకోవాలని ,అంతే కాకుండా కొన్ని పాఠశాల యాజమాన్యాలు అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారు అని కొన్ని పాఠశాలలకు అట స్థలాలు కూడా లేకుండా పాఠశాలలు నడిపిస్తున్నారు అని అట్టి విద్యాసంస్థలు పైన చర్యలు తీసుకోవాలి అని ప్రతి పాఠశాలలో నోటీసు బోర్డు లో ప్రతి తరగతి కి సంబంధిన ఫీజు వివరాలు తెలిపేలా వుండాలి అని విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి బంగారు బాటకు దారి చూపాలి అని కోరడం జరిగింది. దీనికి గాను కలెక్టర్ స్పందించి జిల్లా విద్యాధికారి కి చెప్పి అలాంటి పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ నాయకులు రుద్రవేని సుదీప్ కొడం వెంకటేష్. తిరుపతి. భాను. కోటి .అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో క్యూలైన్లో ఉన్నటువంటి భక్తులకు పాలు వితరణ..



**వేములవాడ, జూన్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):** సోమవారం రోజున శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కోడె లైన్లో ఉన్నటువంటి భక్తులకు వేములవాడ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘం కోశాధికారి కటకం కిషన్ రాజ్యలక్ష్మి దంపతులు మరియు వారి కుమారుడు శ్రీ మంటప హనుమాన్ భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షులునాగరాజు రాధిక దంపతులు 100 లీటర్ల పాలను భక్తులకు పంపిణీ చేసినారు ఇట్టి కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ఏఈఓ బ్రహ్మంగారి శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ గుట్టను విద్యుత్ అధికారులు పర్యవేక్షణ



**కమలాపూర్ జూన్ 10 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ గుట్ట వద్ద కొత్తగా విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయుటకు ఎస్టిమేషన్ చేయడానికి అసిస్టెంట్ ఇంజనీర్ సంపత్ రావు మరియు ఏఎల్ఎం స్వామి వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ బృందం సందర్శించారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముడితల ప్రణవ్ దృష్టికి తీసుకువెళ్లగా రాబోవు జాతరకు విద్యుత్ సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ద్వారా మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ ఆకారపు అశోక్ డైరెక్టర్లు మాసాని చంద్రశేఖర్ ,వైనాల సాంబయ్య ,,కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఓబిసి తౌటం రవీందర్, కంభంపాటి ప్రసాద్, మౌటం బాలాజీ, మాట్ల మనోజ్ ,పుల్ల సునీల్, వెంకటేష్, మాట్ల కళ్యాణ్ ,మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్



**చందుర్తి మండల్ జూన్ 10 ( మన వార్త ప్రతినిధి ముఖేష్)** చందుర్తి మండల కేంద్రంలో A స్క్వేర్ గ్రూప్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కంపెనీ ఆధ్వర్యంలో చందుర్తి లోకల్ క్రికెట్ టోర్నమెంట్ను సోమవారం చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ ఛైర్మన్ మహమ్మద్ అజీమ్ ప్రారంభించారు.చందుర్తి హై స్కూల్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లో లోకల్ క్రికెట్ జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఆయన మాట్లాడుతూ.. యువకులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు.

## శివాలయంలో అన్నదానం..



**జమ్మికుంట, జూన్ 10( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పుట్టినరోజు అలాగే జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య జన్మదినం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయం (బొమ్మల గుడి)లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి రవీందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్వరరావు,సీనియర్ నాయకులు సాయి రవి ,యూత్ నాయకులు సజ్జు మాజీ పట్టణ ఉపాధ్యక్షుడు బుర్ర కుమార్ గౌడ్, రాచపల్లి రమేష్ ,గుల్లి జపాన్ ,ఏబూసి ఓదెలు, దుగ్గల భాస్కర్, తిరుపతిరెడ్డి ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్లె కవ్వంపల్లి జన్మదిన వేడుకలు..



**జమ్మికుంట, జూన్ 10( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మనకొండూరు శాసన సభ్యులు, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పుట్టిన రోజు సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ సజ్జద్ ఆద్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్ల ,పండ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణ రెడ్డి, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్, మాజీ కౌన్సిలర్ దొడ్డే సదానందం,మహమ్మద్ రంజాన్ , వంగ రామకృష్ణ ,దొడ్డే నవీన్, కొలుగురి శ్రీనివాస్,యెట్లా అశోక్, పార్లపల్లి నాగరాజు,జునూతుల మారుతి రెడ్డి ,మైస సురేష్, రోమాల రాజు, జావిద్,పాతకల అనిల్ , ఎన్ ఎస్ యు ఐ జమ్మికుంట మండల అధ్యక్షుడు వాసాల సుధీర్,యూత్ కాంగ్రెస్ నాయకులు జగన్,అరుణ్ , సుధాకర్,రాజు, సల్లు బాబా , ఫాయాజ్,అనిల్ వైట్ , పుల్ల రవి , అంబాల రాజు,పథకాల సాయి కిరణ్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సర్కారు బడిలోన చదవాలిరా



**–పాటను విడుదల చేసిన బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...**

**సైదాపూర్ జూన్ 10 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** రచయిత గాయకుడు అనపురం రమేశ్ గౌడ్ రాసిన సర్కారు బడిలోన చదవాలిరా అనే మోటివేషన్ పాటను బిసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మనపల్లెమస్తి యూట్యూబ్ చానల్ ఆదివారం రాత్రి హుస్నాబాద్ లో మంత్రి కార్యాలయంలో పోస్టర్,పాట ను విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ రచయిత గాయకుడు అనపురం రమేశ్ గౌడ్ ను అభినందించారు.ఈ పాటను అనపురం రమేశ్ గౌడ్ రాసి పాడగా ఫిమేల్ సింగర్ గా మంచాల నిఖిల పాడారు.మ్యూజిక్:విల్సన్ అందించగా డిఓపి సంతోష్ స్టార్ చేసినట్లు,అనంతరం బిసి సంక్షేమ నాయకులు మార్క అనిల్ గౌడ్ అనపురం రమేశ్ గౌడ్ ను శాలువాతో సన్మానించినట్లు,పలువురు అనపురం రమేశ్ గౌడ్ ను అభినందించినట్లు అనపురం రమేశ్ గౌడ్ తెలిపారు.ఇక్కడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేడం లింగమూర్తి,కేతిరి లక్ష్మారెడ్డి,కర్ణకంటి మంజుల అనపురం శ్రీనివాస్,గడ్డం కనకయ్య,సారయ్య,పిల్లి రమేశ్,రాజు,వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి అధిక ఉత్పత్తి తోనే ఏరియా అభివృద్ధి...



**–మందమరి ఏరియా జిఎం మనోహర్**

**మంచిర్యాల,జూన్ 10(మన వార్త ప్రతినిధి )** మందమర్రి ఏరియాకు ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు ఉద్యోగులు అనే తేడా లేకుండా అందరూ అంకితభావంతో పనిచేయాలని ఏరియా జిఎం మనోహర్ తెలిపారు. సోమవారం ఏరియాలోని శాంతి కానీ దానిని సందర్శించారు. గణికి సంబంధించిన ప్లాన్లను పరిశీలించారు. రోజువారీగా సాధిస్తున్న ఉత్పత్తి లక్ష్యాలను గని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద రహిత ఉత్పత్తి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అధికారులు ఉద్యోగులు విధిగా రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వహించాలని కోరారు. పని స్థలాలను పక్క పర్యవేక్షణ చేయాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి ఉద్యోగులు తీసుకువెళ్లాలని చెప్పారు. విధి నిర్వహణలో తొందరపాటు చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సమస్త మనది అనే భావనతో పని చేస్తే సత్ఫలితాలు సాధిస్తామని చెప్పారు. గనులలో ప్రమాదాల నివారణకు సంబంధించి పగడ్బందీ సాంకేతిక రక్షణ చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు. సమిష్టి కృషితో ఉద్యోగు లు అధికారులు పరస్పరం సహకరించుకుంటూ విధినిర్వహణలో ముందుకు సాగితే అభివృద్ధికి ఏలాంటి డోకా ఉండదని చెప్పారు. అనంతరం గనిలో దిగి పని స్థలాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శాంతి కని ఏజెంట్ విజయ ప్రసాద్. గని మేనేజర్ సంజయ్ కుమార్ సి హ్నా. గ్రూపు ఇంజనీర్ బసవరాజు ఇతర అధికారులుపాల్గొన్నారు.

## కవంపల్లి సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ఇల్లందకుంట , జూన్ 10 ( మన వార్త ప్రతినిధి దేవేందర్ )** ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూర్ మ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ జన్మదినం సందర్బంగా ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం లో అర్చన పూజ కార్యక్రమాలు చేసి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషం గా ఉండాలని వేద పండితులు దీవించడం జరిగింది అన్నారు. అనంతరం ఇల్లందకుంట మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు కరీంనగర్ ఎల్ ఎం డి లోని ప్రజాభవన్ వెళ్లి సత్యనారాయణ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసీ శాలువా తో సన్మానం చేసి లడ్డు ప్రసాదం ఇవ్వడం తోపాటు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశామన్నారు . ఈకార్యక్రమంలో జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేష్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు పర్లపెల్లి నాగరాజు, పాతకాల అనిల్, గోలి కిరణ్ ,వెంకటేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు..



**కరీంనగర్, జూన్ 10( మన వార్త ప్రతినిధి):** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ లో తెలంగాణ చౌక్ లో బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల నేతలు జాజుల జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ ల సమస్యపై నిరంతరం పోరాటం చేస్తున్నారని తన పోరాటాల వలన బీసీ విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేశారని అన్నారు.ఇట్టి వసతి గృహాల్లో సన్న బియ్యంతో భోజనం పెడుతున్నారని తెలిపారు.బీసీ కులగనన చేయాలని చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ల ఏర్పాటుకు పోరాటం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి.ఎస్ ఆనంద్,జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడు రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారాజు రాకేష్ చారి , యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ ,విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బోయిని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీకొని యువకునికి గాయాలు




**శంకరపట్నం,జూన్10 (మనవార్త ప్రతినిధి సంతోష్)** శంకరపట్నం మండలంలోని రాజాపూర్ గ్రామ సమీపంలో ఓ యువకుడు ద్విచక్ర వాహనంతో చెట్టుకు ఢీకొనడంతో తలకు గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ధర్మారం గ్రామానికి చెందిన దేవునూరి అనిల్(25) మొలంగూర్ నుండి ఇంటికి వెళ్తున్న క్రమంలో రాజాపూర్ సమీపంలో చెట్టుకు ఢీకొని ద్విచక్ర వాహనం నుండి కింద పడిపోయాడు.తలకు గాయమవడంతో స్థానికులు అతడిని 108 అంబులెన్స్ లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## గ్రామంలో బడిబాట కార్యక్రమం

**చందుర్తి మండల్ జూన్ 10 ( మన వార్త ప్రతినిధి ముఖేష్):** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కేంద్రంలో మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల వారి ఆధ్వర్యంలో సోమవారం రోజున బడిబాట కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మకమైన విద్య అందుతుందని అంతేకాకుండా ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా భోజనం, దుస్తులు, పుస్తకాలు, ప్రభుత్వం సమకూరుస్తుందని కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో చేరాలన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు బడిబాట కార్యక్రమం గ్రామంలో పిల్లలతో కలిసి నిర్వహించడం జరిగింది పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చదివించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పాండిచ్చేరిలో ముగించారు



**మన వార్త** కథానాయకుడు కమల్‌హాసన్.. దర్శకుడు మణిరత్నం కలయికలో రూపొందుతోన్న చిత్రం 'థగ్ లైఫ్'. రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జెయింట్ మూవీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.త్రిష కథానాయిక. శింబు, అభిరామి, జోజు జార్జ్, ఐశ్వర్య లక్ష్మీ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా తాజాగా పాండిచ్చేరిలో కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. దీనిలో భాగంగా కమల్‌పై ఒక భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించినట్లు తెలిసింది. దీనితో ఇప్పటికే 60శాతానికి పైగా చిత్రీకరణ పూర్తయినట్లు సమాచారం. మరో 40రోజుల్లో మిగిలిన చిత్రీకరణను పూర్తి చేసేందుకు చిత్ర వర్గాలు సమాయత్తమవుతున్నాయి. త్వరలోనే చెన్నైలో తదుపరి షెడ్యూల్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆగస్టు నెలాఖరు కల్లా మొత్తం చిత్రీకరణ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

## మందమర్రి టిడిపి పట్టణ అధ్యక్షునిగా రెండవ జోన్ కు చెందిన బాసాల సంపత్ నియామకం...



**మంచిర్యాల్ , జూన్ 10 (మన వార్తా ప్రతినిధి )**
మందమర్రి టిడిపి పట్టణ అధ్యక్షునిగా రెండవ జోన్ కు చెందిన బాసాల సంపత్ నియామకమయ్యారు.ఈ సందర్భంగా టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు పి సంజయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.దీనితో సంపత్ అనుచరులు హర్షం వ్యక్తం చేస్తూ సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ పట్టణంలో ప్రజా సమస్యల సాధన కోసం పోరాడుతానని పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తనపై నమ్మకం ఉంచి కట్టబెట్టిన సంజయ్ కుమార్ కు, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు.

# శివాలయంలో బీజేపీ నాయకులు అన్నదానం..



**జమ్మికుంట, జూన్ 10( మన వార్త ప్రతినిధి):**
కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రిగా ప్రమాణం చేసిన సందర్భంగా అలాగే ఆకుల రాజేందర్ జన్మదిన సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కైలాస కోటి గణేష్, ఊడుగుల మహేందర్, పొనగంటి రవికుమార్ , సంద మహేందర్, ఆకుల పోచయ్య, ఆకుల నివాస్,శరత్, రావుల మహిపాల్, పొనగంటి ప్రశాంత్, పొనగంటి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో టిడిపి పార్టీకి పూర్వ వైభవం రానున్నదని



**మంచిర్యాల్ , జూన్ 10 ( మన వార్త ప్రతినిధి )**
మందమర్రి సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో పట్టణంలోని 24 వార్డుల అధ్యక్షులతో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో మరో రెండు రోజుల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నాడు పేర్కొన్నారు కూటమిగా ఏర్పడి రికార్డ్ స్థాయి విజయాన్ని నమోదు చేయడంలో బాబు కీలక పాత్ర పోషించాడని అని అన్నారు తెలంగాణలో కూడా పార్టీ పూర్వ వైభవం కోసం పనిచేయాలని ఇటీవల తాము కలిసిన సందర్భంగా చెప్పడం జరిగిందని అన్నారు తెలంగాణ టిడిపి నాయకులందరూ కలువగా పార్టీకి సంబంధించి దశ దిశ చేశారని పేర్కొన్నారు ఈ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అవసరమైతే కూటమిగా ఏర్పడి పోటీ చేయడం తప్పదని ఆయన చెప్పారు దీన్ని దృష్టిలో పెట్టుకొని పాలకవర్గం లేని మందమర్రి మున్సిపాలిటీలో ప్రజా సమస్యల సాధన కోసం అందరు పని చేయాలని తెలిపారు పార్టీకి రాష్ట్రంలో ఆదరణ పెరగనున్నదని ఆయా పార్టీలో చేరినటువంటి వారు తిరిగి పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు ఈ సమావేశంలో నాయకులు ఎండి షరీఫా వాసాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మనమే ఇలాగే నిలబడితే జయమే



**మన వార్త** మొన్న శుక్రవారం విడుదలైన సినిమాల్లో చెప్పుకోదగ్గ ముద్ర వేసింది మనమే ఒక్కటే. కాజల్ అగర్వాల్ సత్యభామ దాని జానర్ ప్రేక్షకులను సైతం మెప్పించలేకపోవడంతో ఫ్యామిలీ ఆడియన్స్ ఛాయస్ మనమే అయ్యింది.బుక్ మై షో ట్రెండ్ ప్రకారం చూస్తే మొదటి రోజు 55 వేల టికెట్లు అమ్ముడుపోతే రెండు రోజు శనివారం ఏకంగా 67 వేల టికెట్లు సేలయ్యాయి.ఇవాళ సండే కనీసం లక్షకు పైగా నమోదయ్యే అవకాశం పుష్కలంగా ఉంది. ఇవి అత్యంత భారీ అని చెప్పలేం కానీ మనమేకు వచ్చిన టాక్ ప్రకారం చూసుకుంటే డీసెంట్ కన్నా బెటరనే చెప్పాలి. అసలు సవాల్ రేపటి నుంచి ఉంటుంది.సోమవారం నుంచి డ్రాప్ శాతం ఎంత ఉంటుందనేది బాక్సాఫీస్ స్టేటస్ ని నిర్ణయించబోతోంది. ఒకవేళ కనీసం యాభై శాతం ఆక్యుపెన్సీని నిలబెట్టుకోగలిగితే హిట్ వైపు పరుగులు పెట్టొచ్చు. కానీ అదంత సులభం కాదు. శర్వానంద్ కృతి శెట్టి జంట, చైల్డ్ సెంటిమెంట్, ఎమోషన్స్, కలర్ ఫుల్ లండన్ విజువల్ ఇలా అన్ని హంగులు ఉన్నట్టు కనిపిస్తున్నా ఆడియన్స్ ని పూర్తి స్థాయిలో మనమే సంతృప్తిపరచలేకపోయింది. అయినా సరే మరీ బ్యాడ్ గా లేదనే మౌత్ టాక్ శ్రీరామ రక్షలా కాపాడుతోంది. హేశం అబ్దుల్ వహాబ్ పేరుకు పదహారు పాటలు ఇచ్చినా గొప్ప ఆల్బమ్ కాలేకపోయింది.వచ్చే వారం సుధీర్ బాబు హరోంహరతో పాటు మరికొన్ని చిన్న సినిమాలు పోటీ ఉన్నాయి కాబట్టి కుటుంబ ప్రేక్షకుల పరంగా చూసుకుంటే మనమేకి ఇంకో వారం ఛాన్స్ ఉంది. కాకపోతే ఈ టాక్ తో ఎంతమేరకు స్థిరంగా ఉంటుందనేది వేచి చూడాలి.

# ఆకాశానికే జాబిలి అందం..



**మన వార్త** ఆకాశానికే జాబిలి అందం..దర్శకుడు కె.విజయభాస్కర్ మళ్లీ ఓ సరికొత్త ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రానికి శ్రీకారం చుట్టారు. 'నువ్వేకావాలి, మన్మథుడు, మల్లీశ్వరి' వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ఆయన స్వీయ దర్శకత్వంలో 'ఉషా పరిణయం' అనే అందమైన టైటిల్‌తో ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటీఫుల్ అనేది ఉపశీర్షిక. విజయభాస్కర్ క్రాఫ్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా నటిస్తుండగా, తాన్వీ ఆకాంక్ష హీరోయిన్‌గా పరిచయం కాబోతుంది.చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. ఇటీవల ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. తాజాగా ఈ చిత్రం నుంచి 'ఆకాశానికే జాబిలి అందం.. భూగోళానికే నా చెలి అందం..' అంటూ సాగే ఓ ప్రేమగీతాన్ని తొలి లిరికల్ సాంగ్‌గా విడుదల చేశారు.ఆర్.ఆర్.ధ్రువన్ సంగీత సారథ్యంలో రూపొందిన ఈ పాటకు అలరాజు సాహిత్యం అందించారు. ఆర్.ఆర్.ధ్రువన్ ఈ ప్రేమగీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా దర్శక, నిర్మాత విజయ భాస్కర్ మాట్లాడుతూ, 'ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ప్రేమకథలో సరికొత్తగా ఉండే విధంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ చిత్రం ప్రేమకు నేనిచ్చే డెఫినేషన్. ఇదొక మంచి లవ్‌స్టోరీ. సినిమా లవర్స్‌కు విందుభోజనంలా ఉంటుంది. అన్ని ఎమోషన్స్ ఈ చిత్రంలో ఉన్నాయి. ఈ సినిమా సంగీతంలో ధ్రువన్ విశ్వరూపం చూస్తారు' అని అన్నారు. సూర్య, రవి, శివతేజ, అలీ, వెన్నెలకిషోర్, శివాజీ రాజా, ఆమని, సుధ, ఆనంద్ చక్రపాణి, రజిత, బాలక్రిష్ణ, సూర్య, మధుమణి తదితరులు ఈ చిత్రంలో ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

# బాలయ్య వేగానికి వయసు లేదు



**మన వార్త** మాములుగా ఎంత పెద్ద స్టార్ అయినా ఆరు పదుల వయసు దాటాక శక్తి తగ్గడంతో పాటు రిస్కులు గట్రా మానేయడం కనిపిస్తుంది. కొత్త తరంతో పోటీ పడలేక వెనుకబడే వారు ఎందరో.కానీ టాలీవుడ్ సీనియర్లు మాత్రం కొత్త ఉత్సాహంతో ఉరకలు వేస్తుంటారు. అందులో బాలయ్య గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఈ రోజు జూన్ 10 ఆయన పుట్టినరోజు సందర్భాన్ని అభిమానులు చాలా స్పెషల్ గా ఫీలవుతున్నారు. ముచ్చటగా మూడోసారి హిందూపూర్ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్న సందర్భంతో పాటు ఇద్దరు అల్లుళ్ళు ప్రజా ప్రతినిధులుగా గెలవడం మరో ఘట్టం.దర్శకుడు బోయపాటి శీనుతో చేయబోయే నాలుగో బ్లాక్ బస్టర్ కు ఇవాళే శ్రీకారం చుట్టారు. అధికారిక ప్రకటన ఇచ్చారు కానీ రామోజీరావు అకాల మరణం దృష్ట్యా సంతాప దినాల నేపథ్యంలో పూజా కార్యక్రమం వాయిదా వేశారు. అలాగే సితార ఎంటర్ టైన్మెంట్స్ బాబీ దర్శకత్వంలో తీస్తున్న యాక్షన్ ఎంటర్ టైనర్ తాలుకు టైటిల్ రివీల్ కూడా పోస్ట్ పోన్ అయ్యింది. వీరమాస్ అనే పేరు ఆల్రెడీ లీకు రూపంలో తిరుగుతోంది. రెండో కూతురు తేజస్వినిని సమర్పకురాలిగా పరిచయం చేస్తూ 14 రీల్స్ తో పాటు బోయపాటి శీను సినిమాలో నిర్మాణ భాగస్వామిగా మార్చబోతున్నారు. ఇంకోవైపు అన్ స్టాపబుల్ సీజన్ 4కి రంగం సిద్ధమవుతోంది. అధికార పార్టీ ఎమ్మెల్యేగా సరికొత్త హోదాలో బాలయ్య చేయబోయే సందడికి భారీ సెలబ్రిటీలు వస్తారనే టాక్ ఆల్రెడీ ఉంది. మూడు ఫ్లాపుల తర్వాత డీలాపడిన అభిమానులకు జోష్ ఇస్తూ వరసగా అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి రూపంలో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్లు ఇచ్చిన తర్వాత ఒక్కసారిగా ఫ్యాన్స్ లో కొత్త ఊపొచ్చింది.

# 39 రన్స్ కే ఆలౌట్..



**మన వార్త** టి20 ప్రపంచ కప్ లో సరికొత్త సంచలనాలు నమోదవుతున్నాయి. ఇప్పటికే రెండు మ్యాచ్ లు సూపర్ ఓవర్ దాక వెళ్ళగా.. మరికొన్ని మ్యాచులు చివరి వరకు ఉత్కంఠ గా సాగాయి.మొత్తానికి ఇప్పటివరకు జరిగిన మ్యాచ్లలో బౌలర్లదే ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది.. అయితే ఆదివారం వెస్టిండీస్, ఉగాండా జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో సంచలనం నమోదయింది. టి20 ప్రపంచ కప్ చరిత్రలోనే అత్యల్ప స్కోర్ రికార్డయింది. ప్రస్తుత టి20 వరల్డ్ కప్ లో నమిబియా, స్కాట్లాండ్, కెనడా, అమెరికా వంటి పసికూన లాంటి జట్లు దుమ్మురేపుతుంటే.. ఉగాండా మాత్రం సత్తా చూపడం లేదు. పైగా దారుణమైన బ్యాటింగ్, బౌలింగ్ అంతకంటే చెత్త ఫీల్డింగ్ తో అత్యంత చెత్త రికార్డును తన పేరు మీద లిఖించుకుంది. వెస్టిండీస్ జట్టుతో జరిగిన మ్యాచ్ లో 39 పరుగులకే ఆల్ అవుటై, ఉగాండా తన పసికూనతత్వాన్ని మరోసారి నిరూపించుకుంది. గల్లి స్థాయికి దిగజారిన ఆట తీరు ప్రదర్శించి పరువు తీసుకుంది. ఈ మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టపోయి 173 పరుగులు చేసింది. జాన్సన్ చార్లెస్ 44, ఆంద్రి రస్సెల్ 30లి విధ్వంసకర ఆట తీరు ప్రదర్శించడంతో వెస్టిండీస్ ఆ స్కోర్ చేయగలిగింది. ఉగాండా బౌలర్లలో మసాబా రెండు వికెట్లు పడగొట్టాడు. రామ్ జనీ, కోస్మాస్, దినేష్ తలా ఒక వికెట్ దక్కించుకున్నారు.174 పరుగుల భారీ లక్ష్యాన్ని చేదించేందుకు రంగంలోకి దిగిన ఉగాండా.. కేవలం 12 ఓవర్లలో 39 పరుగులకే కుప్ప కూలింది. వెస్టిండీస్ బౌలర్లలో అఖిల్ హొస్సేన్ ఐదు వికెట్లు పడగొట్టి అదరగొట్టాడు. అల్జారి జోసెఫ్ 2 వికెట్లు తీసి సత్తా చాటాడు. రోమారియో షెఫర్డ్ , మోతీ, ఆంద్రి రసెల్ తలా ఒక వికెట్ దక్కించుకున్నారు.ఈ గెలుపు ద్వారా టి20 ప్రపంచ కప్ చరిత్రలో పరుగులపరంగా భారీ విక్టరీ సాధించిన రెండవ జట్టుగా వెస్టిండీస్ రికార్డ్ సృష్టించింది. వెస్టిండీస్ కంటే శ్రీలంక ఈ జాబితాలో ముందుంది. 2007 టి20 ప్రపంచ కప్ లో శ్రీలంక 172 పరుగుల తేడాతో కెన్యా జట్టును ఓడించింది. పరుగులపరంగా శ్రీలంక జట్టు దే అతిపెద్ద విజయం. రెండో స్థానంలో తాజా విజయం (134 పరుగుల భారీ తేడా) తో వెస్టిండీస్ రెండవ స్థానంలో నిలిచింది. ఈ విజయం ద్వారా ఆఫ్ఘనిస్తాన్, దక్షిణాఫ్రికా ను వెస్టిండీస్ అధిగమించింది. 2021 టి20 ప్రపంచ కప్ లో ఆఫ్ఘనిస్తాన్ స్కాట్లాండ్ పై 130 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇక తాజా ప్రపంచ కప్ లో ఆఫ్ఘనిస్తాన్ ఉగాండా జట్టుపై 125 పరుగుల తేడాతో విజయం అందుకుంది. 2009టి20 ప్రపంచ కప్ లో స్కాట్లాండ్ జట్టును దక్షిణాఫ్రికా 130 పరుగుల తేడాతో మట్టి కరిపించింది.